
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 11-2-2026 పేజీలు : 09



# ఓటుకు నోటు...

2 లో..

- ఉప ఎన్నిక రికార్డ్ బ్రేక్
- ఒక్క ఓటు ఖరీదు రూ.6 వేల పైమాటే
- ఖరీదైన రాజకీయాలకు చిరునామా "హుజురాబాద్"

హుజురాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :

హుజురాబాద్ అంటేనే ఇప్పుడు ఖరీదైన ఎన్నికలకు పర్యాయపదంగా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో సైతం హుజురాబాద్ ఉప ఎన్నిక మాదిరిగా మారింది. ఉప ఎన్నికల సందర్భంగా ఒక్క ఓటు ఖరీదు రూ.6 వేలు ఇవ్వగా ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో సైతం అంతకుమించి డబ్బులు ఇచ్చి ఓట్లను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఓటు హక్కు ప్రజాస్వామ్య ఆయుధం కాగా... అది నేడు నోట్ల మోసగాళ్ల చేతిలో సరుకుగా మారిపోయింది.- వేల కోట్లకు చేరిన ఉప ఎన్నిక ఖర్చుఃదేశంలో ఎక్కడా లేని విధంగా హుజురాబాద్ ఉప ఎన్నిక కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చైనట్లు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేగింది. అధికార పార్టీ, ఈటెల రాజేందర్ మధ్య సాగిన నోట్ల యుద్ధం ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా ఖూనీ చేసింది. ఆ ఎన్నికల నుంచే హుజురాబాద్ రాజకీయాలు 'ఖరీదైన రాజకీయాలు'గా ముద్ర పడిపోయాయి.- సర్పంచ్ ఎన్నికకే కోటుఃఒక సర్పంచ్ ఎన్నిక కోసం రూ.50 లక్షల 75 వేల రూపాయల డిపాజిట్ పెట్టడమే కాకుండా, ఒక్కో ఓటుకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు పంపిణీ చేసిన ఘటనలు హుజురాబాద్‌లో బహిరంగ రహస్యాలే. ప్రజాసేవకు ఎన్నికలు కాకుండా... పెట్టుబడుల రికవరీ కేంద్రాలుగా మారుతున్నాయి.






# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- 1300 మంది పోలీసులతో భద్రత
- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా
- స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల భద్రత
- పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి:
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సోమవారం తెలిపారు.ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు మొత్తం 1300 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే 900 మంది పోలీసు సిబ్బంది ప్రత్యేక విధుల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 109 పోలింగ్ లొకేషన్లలో 28 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు.

మిగతా 4లో...

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం
డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

5 లో..



# యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు



**శంకరపట్నం: ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని గ్రామాల్లో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రబ్బి సీజన్లో యూరియా ఫర్టిలైజర్ షాపుల్లో లభించకపోవడంతో పల్లె రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బుకింగ్ విధానాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఫర్టిలైజర్ షాప్ యజమానులు యూరియా కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. చిన్న సన్నాకారు రైతులకు మొబైల్ బుకింగ్ అప్లికేషన్ విధానము తెలియకపోవడంతో ముందుకు రాక నష్టపోతున్నారు. యూరియా కోసం అనేక అవస్థలు పడుతున్నారు అధికారులు మాత్రం సులభంగా సురక్షితంగా యూరియా బుకింగ్ చేసుకున్న సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటనలు చేయటం పట్ల రైతులు వ్యవసాయ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు యూరియా బుకింగ్ విధానం తెలియకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు శంకరపట్నం మండల గ్రామ రైతులు తెలిపారు చదువు రాకపోవడంతో బుకింగ్ విధానం ఎలా చేస్తామని వారు అధికారులను ప్రశ్నించారు. మొబైల్ నంబర్ ద్వారా యూరియా బుకింగ్ యాప్ లో సులభంగా లాగిన్ అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ రైతులు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు ఇంతవరకు కూడా వ్యవసాయ రంగంపై ఆధారపడి అప్పుల పాలైతే అయితే కనీసం మొబైల్ ఫోను కూడా కొనుగోలు చేయలేదని పలు గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతను సృష్టించే డీలర్లను గుర్తించి లైసెన్సులు రద్దు చేసే విధానం చేపట్టాక. అధికారులు డీలర్ల వద్ద నెల మామూలు పెద్ద మొత్తంలో తీసుకొని యూరియా కొరత సృష్టించడం తెర వెనక కొందరు అధికారులు ఉన్నట్లు ఉన్నాయి అన్నారు. బుజజమాని పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన వారు ఓటిపి అందించలని వ్యవసాయ అధికారులు ప్రకటించడం రైతులు జీర్ణించుకోవడం లేదు. అసలు మొబైల్ లేదని ఎలా బుకింగ్ చేసుకొని ఓటిపి చెప్పాలని వారు అధికారులను ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో డీలర్లు కొందరు యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేయడానికి కొనసాగుతుందని అభిప్రాయం. గ్రామాలలో ఉండి అంతేకాకుండా ఫర్టిలైజర్ షాపుల్లో జిల్లా ఉన్నత స్థాయి వర్గాల సమగ్ర విచారణ జరిపి యూరియా కొరత సృష్టించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరారు. కొందరు డీలర్లు గ్రామాల్లో యూరియా కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**కొనరావుపేట: ఫిబ్రవరి.10(ప్రజా జ్యోతి) :** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన మహమ్మద్ బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఇదే గ్రామానికి చెందిన వాసం పెల్లి లావణ్య, గంగ స్వామి, దంపతులు మరియు భానుచందర్ లు కలిసి యాబై కిలోల బియ్యం అలాగే వంగళ శ్రీనివాస్ వెయ్యి రూపాయల నగదు అందజేశారు బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సేపద్యంలో మానవత దృక్పథంతో ఈ సహాయాన్ని అందించారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలబడమే సమాజ బాధ్యత అని తెలిపారు. బియ్యం



అందుకున్న కుటుంబ సభ్యులు సహకారం అందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, మహమ్మద్ రఫీక్, ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధంనేడు పోలింగ్, 13న కౌంటింగ్

## పోలీసు ల భారీ బందోబస్తు మధ్య ఎన్నికలు



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మొత్తం 66 డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 3,40,580 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో మహిళా ఓటర్లు 1,70,858, పురుష ఓటర్లు 1,69,679, ఇతరులు 43 మంది ఉన్నారు.నగరవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ కోసం 477 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఇందులో 14 సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు, అలాగే 5 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఎన్నికల బరిలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మొత్తం 389 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.నేడు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరచేందుకు 66 డివిజన్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్సుల కోసం రెండు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేశారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియను 13వ తేదీన కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో నిర్వహించనున్నారు. కౌంటింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలు కాపాడేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ (పాత 144 సెక్షన్) అమలు చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో అమలు చేశారు.ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 6:00 గంటల నుంచి 12వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు ఈ నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి.పోలీసుల బందో బస్తూ మధ్య ఎన్నికలు నిర్వహించనున్నారు.




# ఓటుకు నోటు

**- ఉప ఎన్నిక రికార్డ్ బ్రేక్**

**- ఒక్క ఓటు ఖరీదు రూ.6 వేల పైమాటే**

**- ఖరీదైన రాజకీయాలకు చిరునామా "హుజురాబాద్"**

**హుజురాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** హుజురాబాద్ అంటేనే ఇప్పుడు ఖరీదైన ఎన్నికలకు పర్యాయపదంగా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో సైతం హుజురాబాద్ ఉప ఎన్నిక మాదిరిగా మారింది. ఉప ఎన్నికల సందర్భంగా ఒక్క ఓటు ఖరీదు రూ. 6 వేలు ఇవ్వగా ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో సైతం అంతకుమించి డబ్బులు ఇచ్చి ఓట్లను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఓటు హక్కు ప్రజాస్వామ్య ఆయుధం కాగా... అది నేడు నోట్ల మోసగాళ్ల చేతిలో సరుకుగా మారిపోయింది. **– వేల కోట్లకు చేరిన ఉప ఎన్నిక ఖర్చు:**దేశంలో ఎక్కడా లేని విధంగా హుజురాబాద్ ఉప ఎన్నిక కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చైనట్లు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేగింది. అధికార పార్టీ, ఈటెల రాజేందర్ మధ్య సాగిన నోట్ల యుద్ధం ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా ఖూనీ చేసింది. ఆ ఎన్నికల నుంచే హుజురాబాద్ రాజకీయాలు 'ఖరీదైన రాజకీయాలు'గా ముద్ర పడిపోయాయి. **– సర్పంచ్ ఎన్నికకే కోటు:**ఒక సర్పంచ్ ఎన్నిక కోసం రూ.50 లక్షల 75 వేల రూపాయల డిపాజిట్ పెట్టడమే కాకుండా, ఒక్కో ఓటుకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు పంపిణీ చేసిన ఘటనలు హుజురాబాద్‌లో బహిరంగ రహస్యాలే. ప్రజాసేవకు ఎన్నికలు కాకుండా... పెట్టుబడుల రికవరీ కేంద్రాలుగా మారుతున్నాయి. **– సంఘాల ఎన్నికలకూ నోట్ల మోత:**రాజకీయ పార్టీల ఎన్నికలకే కాదు... వాకర్స్ అసోసియేషన్ వంటి సంఘాల ఎన్నికలకూ రూ.లక్షలు ఖర్చు చేస్తున్న పరిస్థితి. కేవలం ఒక అసోసియేషన్ ఎన్నిక కోసమే రూ.1.50 లక్షలు వెచ్చించారంటే హుజురాబాద్ రాజకీయ వాతావరణం ఎంతగా కలుషితమైందో అర్థమవుతోంది. **– చైతన్యానికి బదులు కరెన్సీ ప్రభావం:**చైతన్యవంతమైన ప్రాంతంగా పేరొందిన హుజురాబాద్ నేడు కరెన్సీ కోరల్లో చిక్కుకుంది. ఓటు విలువ తగ్గిపోతుండగా... నోటు విలువ పెరుగుతోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికలే ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఫిబ్రవరి -10 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ బేసిక్ లైఫ్ సపోర్ట్ నుంచి పలు పరికరాలతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ గా తీర్చిదిద్దగా.. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆ వాహనంలోని ట్రాన్స్పోర్ట్ వెంటిలేటర్ విత్ డీఫిబ్రిలేటర్, మానిటర్ తదితర అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరును ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి తొందరగా చేరుకోని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చాలని సిబ్బంది కి తెలియజేశారు. అనంతరం వాహనంలోని రికార్డులను పరిశీలించి ఇబ్బంది యొక్క పనితీరును ప్రశంసించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహ, 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్, సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వడ్నాల అనిల్ కుమార్, పోచంపల్లి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.



# కేశవపట్నం పాపయ్యపల్లె రోడ్డు సర్వే పూర్తి

(సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్)



**శంకరపట్నం: ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి,**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం నుంచి పాపయ్యపల్లె వరకు 2.3 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధికి సంబంధించి వాగుపైన బ్రిడ్జి, కెనాల్‌పైన బ్రిడ్జి నిర్మాణాలతో కలిపి రోడ్డు సర్వేను మంగళవారం నిర్వహించినట్లు కేశవపట్నం గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రవీణ్ (గ్రా= ాజు) ఆధ్వర్యంలో కేశవపట్నం--కరింపేట దారి నుంచి పాపయ్యపల్లె లింక్ రోడ్డు మార్గం మీదుగా ఈ సర్వే చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, పథకం కింద 60 శాతం కేంద్ర నిధులు, 40 శాతం రాష్ట్ర నిధులతో రోడ్డు పనులు, వాగు మరియు కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేయడానికి సంబంధిత ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా పాపయ్యపల్లె గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో ప్రజలకు బ్యాంకింగ్ పథకాలపై అవగాహన

**ముస్తాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండలంలోని శివకేశవ ఆలయాల ఆవరణలో ఎస్బీఐ బ్యాంక్ పోతుగల్ శాఖ, ముస్తాబాద్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసి వీక్ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బ్యాంకింగ్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనకు సంవత్సరానికి రూ.436 మాత్రమే ప్రీమియం చెల్లించి బీమా రక్షణ పొందవచ్చని, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనకు రూ.20 చెల్లిస్తే ప్రమాద బీమా లభిస్తుందని తెలిపారు. అలాగే అటల్ పెన్షన్ యోజన, సమృద్ధి యోజన పథకాలు, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. సైబర్ మోసాలపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటిపిని ఎవరికి తెలియపరచకూడదని, డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, బ్లూ రంగులో ఉండే ఏపీకే ఫైల్స్ ఉన్న యాప్‌లను ప్రెస్ చేయవద్దని, తెలియని ఆన్‌లైన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు. బ్యాంక్ ఖాతాదారుల గుర్తింపు మరియు చిరునామా ధ్రువీకరణ కోసం కేవైసీ తప్పనిసరి అని, ఒక్కసారి కేవైసీ పూర్తి చేస్తే ఇతర ఆర్థిక సంస్థల్లో మళ్లీ మళ్లీ చేయాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే నకిలీ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటిపి లేదా పాస్‌వర్డ్ అడగవని స్పష్టం చేశారు. తమ బ్యాంక్ ఖాతాలను ఇతరులు వాడుకునేలా ఇవ్వకూడదని, తమ ఖాతా ద్వారా అక్రమ లావాదేవీలు జరిగితే చట్టపరంగా ఖాతాదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, దీనివల్ల కఠినమైన శిక్షలు కూడా ఉండవచ్చని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి, ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు, ఎస్బీఐ పోతుగల్ శాఖ మేనేజర్ శ్రీకాంత్, ఆర్ఎం వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

-1300 మంది పోలీసులతో భద్రత -క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

-స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల భద్రత-పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం






**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సోమవారం తెలిపారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు మొత్తం 1300 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే 900 మంది పోలీసు సిబ్బంది ప్రత్యేక విధుల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 109 పోలింగ్ లొకేషన్లలో 28 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు. నగరంలోని 66 వార్డులను 33 రూట్లుగా విభజించి, ప్రతి రూట్‌కు ఒక ఎస్సై, ప్రతి రెండు రూట్లకు ఒక ఇన్స్పెక్టర్‌ను క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా నియమించామని తెలిపారు. ప్రతి నాలుగు క్లస్టర్లకు ఒక ఏసీపీ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించామని వివరించారు. జిల్లాలోని మొత్తం 625 పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడంతో పాటు, సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇప్పటివరకు 189 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేయగా, 49 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేయించినట్లు సీపీ తెలిపారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటికే 13 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నగదు, మద్యం పంపిణీని అరికట్టేందుకు 23 ప్రత్యేక బృందాలు వాహన తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయన్నారు. 11వ తేదీన పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను ఎస్సారార్ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనలు లేదా అవాంఛనీయ సంఘటనలపై ప్రజలు డయల్ 100 లేదా కంట్రోల్ రూమ్ నెంబర్లు 87126 70744, 87126 70745 కు సమాచారం అందించాలని కోరారు. ఓటర్లు ఎవరికీ భయపడకుండా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.

# పోతుగల్ గ్రామానికి గర్వకారణం మాచర్ల మధు కు జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ అవార్డు



**ముస్తాబాద్, జనవరి 10 ( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మాచర్ల మధు కు జాతీయ స్థాయిలో ఫోటోగ్రఫీ రంగంలో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. సోమవారం హైదరాబాద్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్ లో ఫోటో పరివార్ మరియు ఫోటో ఫినా ఎడిటపాయింట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివాహ ఫోటోగ్రాఫర్ల మహోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ కమల్ రాయ్ మరియు పంజాబ్ కు చెందిన ప్రముఖ చిత్ర దర్శకుడు అరుణ్ కుమార్ చేతుల మీదుగా మాచర్ల మధు అవార్డును స్వీకరించారు. వివాహ కార్యక్రమాల చిత్రీకరణలో మధు చూపిన ప్రతిభ, నైపుణ్యం మరియు సృజనాత్మకతను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డు ఎంపికలో బాప్పూ అకాడమీ భూపాల్ కుమార్, అభిమన్యు, ఎడిటపాయింట్ రమేష్, ఓంప్రకాష్, తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంఘం ప్రతినిధి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, సచిన్ బోర్, గోల్డి చావుల, గణేష్ (నాగపూర్) తదితరులు పాల్గొన్నారు. అలాగే మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి వచ్చిన అనేక మంది అనుభవజ్ఞులైన ఫోటోగ్రాఫర్లు ఈ అవార్డును ఎంపిక చేసి, అనంతరం మధు ను అభినందించారు.
ఈ సందర్భంగా పోతుగల్ గ్రామ ప్రజలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మాచర్ల మధు సాధించిన ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన మధు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టతలేని బరి- హంగ్ సంకేతాలే

**-హుజురాబాద్--జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు**

**-మున్సిపల్ లో సత్తా చాటానున్న బీజేపీ-స్పష్టమైన మెజార్టీకి దూరంగా మూడు ప్రధాన పార్టీలు**

**-చైర్మన్ పీఠం కోసం ఎన్నికల తర్వాతే అసలు రాజకీయాలు**







**జమ్మికుంట, ఫిబ్రవరి10( ప్రజాజ్యోతి ):** ప్రస్తుతం జరుగుతున్న హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ పీఠం దక్కించుకునెందుకు ఈసారి స్పష్టమైన మెజార్టీ ఏ పార్టీకి దక్కే అవకాశాలు లేవని అంచనాలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మూడు పార్టీలూ వేరువేరుగా బరిలో నిలవడంతో ఈ ఎన్నికలు త్రిముఖ పోరుగా మారాయి. దీని ఫలితంగా స్పష్టమైన ఆధిక్యం లేకుండా హంగ్ మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడే పరిస్థితి కనిపిస్తోందన్నది ప్రధాన చర్చగా మారింది. హుజురాబాద్, జమ్మికుంట లో ఒక్కో మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా, పాలక పక్షంగా నిలవా అంటే కనీసం 16 వార్డులలో కౌన్సిలర్లు గెలుపు సాధించాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలు చూస్తే ఏ ఒక్క పార్టీ కూడా ఈ 'మ్యాజిక్ ఫిగర్ ను దాటే పరిస్థితి కనిపించడం లేదన్న అభిప్రాయం వ్యక్తమ పుతోంది. ఇది రెండు మున్సిపల్ చరిత్రలో తొలిసారిగా మున్సిపల్ ఎన్నికలు కొత్త రాజకీయ వాతావరణాన్ని సృష్టించే అవకాశముందని విశ్లేష కులు చెబుతున్నారు. **-స్పష్టతలేని బరి... హంగ్ సంకేతాలు:**రాష్ట్రవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే కొంత అధిక్యం ఉన్నప్పటికీ, నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండటం వల్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి బలమైన పట్టు ఉంది. పట్టణ కేంద్రంతో పాటు మున్సిపల్ లో విలీనం అయిన గ్రామాల్లో కూడా ఎమ్మెల్యే కి గట్టి మద్దతు కనిపి స్తోంది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షంగా టీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వాలనే సంకల్పం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిలో కనబడుతుంది. బీజేపీ కూడా కీలక స్థానాలు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా. ఈ మూడు పార్టీల మధ్య ఓట్ల విభజన స్పష్టంగా కనిపిస్తుండటంతో, ఏ పార్టీ కూడా ఒంటరిగా కార్పొరేషన్ పై పట్టు సాధించే పరిస్థితి కనిపించడం లేదన్నది రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అందు వల్ల ఎన్నికల ఫలితాల తర్వాత చైర్మన్ పదవి కోసం అసలు రాజకీయ సమీకరణాలు మొదలయ్యే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎవరు ఎవరితో చేతులు కలుపుతారు.." ఎవరి మద్దతుతో చైర్మన్ పీఠం దక్కుతుంది..? అన్నది ఫలితాల తర్వాతే తేలనుంది. **-మున్సిపల్ లో సత్తా చాటానున్న బీజేపీ :** రెండు పట్టణాలు మున్సిపల్ గా ఏర్పడిన నాటి నుండి బిజెపి అంతంత మాత్రమే పోటీని ఇవ్వగలిగింది. ఈసారి మాత్రం బిజెపి కౌన్సిలర్లు తమ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు ప్రజల్లో కూడా బిజెపి వైపు కొంత సానుకూల ప్రభావం పట్టణాలలో కనిపిస్తుంది. కేంద్ర సహాయక మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పట్టణాలలో నిర్వహించిన కార్నర్ సమావేశాల ఎఫెక్ట్ ఓటర్ల పై స్పష్టంగా కనబడుతుంది కేంద్ర ప్రభుత్వం నుండి తను తీసుకువచ్చినటువంటి నిధుల వివరాలను బ్రోచర్ ద్వారా అందిస్తూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని నిధులను ప్రతి ఏటా మంజూరు చేస్తున్నారు ఓటర్లకు అర్థమయ్యే విధంగా వివరించడమే బిజెపికి కలిసొచ్చిందని చర్చ నడుస్తుంది. సుమారు 6 నుంచి 8 వరకు గెలిచే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. దీంతో చైర్మన్ పీఠం దక్కించుకోవడంలో కీలకంగా బిజెపి కౌన్సిలర్లు మారనున్నారు గతంతో పోలిస్తే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఓటర్లు ఆకర్షితులై బిజెపికి సానుకూలంగా ఓటు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏ పార్టీ చైర్మన్ పీఠం దక్కించుకుంటుంది? ఎవరు ఎవరితో చేతులు కలుపుతారు? అన్న ఉత్కంఠకు 11వ తేదీన ఓటర్ల తీర్పు, 13వ తేదీన కౌన్సిలర్ల భవిష్యత్తు తేలనుంది. అంతవరకు హుజురాబాద్--జమ్మికుంట మున్సిపల్ రాజకీయాలు హాట్ టాపిక్గా కొనసాగనున్నాయి.

# అతిరుద్ర మహాయాగంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**గంభీరావుపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో మంగళవారం రోజున అతిరుద్ర మహా యాగం లో భాగంగా కాశీ విశ్వనాథ మందిర్ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ జోషి గారి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అతి రుద్ర మహాయాగంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా రాజన్న ఆలయ విస్తీర్ణ, అభివృద్ధి పనులు జరగాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణశర్మ తో పాటు వేద పండితులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఎన్నికల విధులపై పోలీసులకు దిశానిర్దేశం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ఏసీపీ గజ్జి కృష్ణ సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు, జాగ్రత్తలపై విపులంగా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి ఎస్సైలు చంద్రకుమార్ అశోక్ రెడ్డి స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా మాత తృతీయ వార్షికోత్సవం

**కుంకుమ పూజలు అభిషేకాలు**



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గర గల శ్రీ దుర్గా మాత తృతీయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగా యి .గ్రామ పురోహితులు హనుమాన్ల శర్మ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాతకు ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలు మహిళల చేత కుంకుమ పూజలు జరిపించారు. అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు సద్ది లక్ష్మారెడ్డి ,నంది కిషన్ ,రావుల లింగారెడ్డి , దుంపటి రమేష్, ముత్యంరెడ్డి, మాదా లక్ష్మీనారాయణ, బండారి బాల్రెడ్డి, మేఘ నరసయ్య, సర్పంచ్ల ఫోరం కనకన్వీనర దొమ్మాటి నరసయ్య , ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాటి రామ్ రెడ్డి ,తదితరులు మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

# ఆర్థిక లావాదేవీలపై అవగాహన సదస్సు

**తిమ్మాపూర్ ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి ):**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో గ్రామ సమైక్య భవనం వద్ద మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) ఆదేశాల మేరకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాంశాలు బ్యాంకింగ్ సేవలపై అవగాహన డిజిటల్ లావాదేవీల వినియోగం పొదుపు విధానాలు రుణాల సమాచారం ప్రభుత్వ ఆర్థిక పథకాలు ఆన్‌లైన్ మోసాల నివారణ గురించి ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు సిబ్బంది తో పాటు సి ఎస్ పి లు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం కిరాణా సామాన్ అందజేత



**తిమ్మాపూర్ ఫిబ్రవరి 10 ( ప్రజాజ్యోతి ):-**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి లో కాశవేని సంపత్ ఇటీవల మరణించగా మంగళవారం ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి కుమారుడు ఇనుకొండ అశోక్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి దశ దినకర్మ కోసం 25ఎస్త్ర ల బియ్యం అలాగే కిరాణం సామాన్ అందించడం జరిగింది. వారి కుటుంబానికి మనో దైర్యాన్ని కలిగించాలని అభగవంతుణ్ణి కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి రమేష్, ఎడ్ల అంజిరెడ్డి,వాలా కౌశిక్ రావు, శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ చెక్ పోస్ట్ వద్ద విస్తృత తనిఖీలు

### మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో




**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ బైపాస్ రోడ్డు వద్ద పోలీస్ చెక్ పోస్ట్ లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలను నిర్వహిస్తున్నారు. వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేస్తూ వాహన నంబర్లు నమోదు చేస్తున్నారు .మున్సిపల్ ఎన్నికల్లో అవినీతి అక్రమాలను డబ్బులు పంచకుండా ఎన్నికల కమిషన్ గట్టి భద్రతా చర్యలు చేపట్టింది.

## 12న దేశవ్యాప్త సమ్మెకు శంకరపట్నం మండల సమితి పిలుపు

**శంకరపట్నం : ఫిబ్రవరి 10ప్రజా జ్యోతిః**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన(4) లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం-2025, విబిజీ రామ్ జి చట్టం విత్తన సవరణ బిల్లు. ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం ఉపసంహరించాలని. కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని వ్యతిరేకిస్తూ(10 )కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ సంఘాలు, ఉద్యోగులు బ్యాంకు ఇన్సూరెన్స్, పబ్లిక్ సెక్టార్ లో పనిచేసే వారికి వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ(2026) ఫిబ్రవరి12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని (ూ×ుఖజ) మండల కార్యదర్శి( పిట్టల సమ్మయ్య ) ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె గోడపత్రికను ఆవిష్కరించారు.



# ఓటు హక్కును వినియోగించుకోవాలి

### మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10: (ప్రజా జ్యోతి):**
జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు.మంగళవారం కలెక్టర్ సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండం సరస్వతి శిశు మందిర్‌లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.అర్బన్ లోకల్ బాడీస్‌కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలతో పాటు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహా మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దాదాపు 470 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, మొత్తం 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ సదుపాయం కల్పించామని, క్రిటికల్



కేంద్రాల వద్ద అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి ప్రశాంతంగా పంపిణీ జరుగుతోందన్నారు.శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొంటూ, ప్రజలు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బహ్రెయిన్‌లో మృతి చెందిన దేవరాజు కుటుంబానికి అండగా గ్రామస్తులు

**ముస్తాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి ):**
గల్ఫ్ దేశమైన బహ్రెయిన్‌లో ఉపాధి నిమిత్తం పనిచేస్తున్న మన పోతుగల్ గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. దేవరాజు అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఈ విషాద ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబానికి 12వ వార్డు మెంబర్ ఆది శేఖర్ మానవతా దృక్పథంతో బియ్యం సహాయం అందించి ఆదుకున్నారు.ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ , తోట ధర్మేందర్, జిల్లా ఎన్ ఆర్ ఐ సెల్ అధ్యక్షులు గీసా అనిత శ్రీనివాస్, కీసర లాస్య, నవీన్, చెప్పురి శ్రీనివాస్, బాలయ్య, రాజయ్య, బుస కుమార్, నాంపల్లి రాజయ్య తదితరులు పాల్గొని దేవరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అలాగే గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబానికి మద్దతుగా నిలిచారు. దేవరాజు ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్తులు ప్రార్థించారు.




# ఇచ్చిన మాట నిలుపుకున్న గాజుల మహేష్

### ఎవరైనా మరణిస్తే (10వేలు)- ఆడపిల్ల జన్మిస్తే(5 వేలు)



**శంకరపట్నం ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలోఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన (మొలంగూర్ )గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన (గాజుల మహేష్) అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయినా కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ కాలనీలో ఎవరికైనా ఆడపిల్ల జన్మిస్తే (రూ.5000) ఎవరైనా మరణిస్తే రూ(10,000 )ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట తప్పకుండా దాసారపు తిరుపతి అనే వ్యక్తికి ఆడపిల్ల జన్మించగా (5000) అందజేయడం జరిగింది.ఇదే ప్రకారం ఇటీవల పేద కుటుంబానికి చెందిన (కాసర్ల సమ్మయ్య )అనారోగ్య రీత్యా మరణించగా ఈరోజు అనగా (మంగళవారం) రోజున కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో బాధిత కుటుంబానికి (రూ10 వేల)నగదు అందజేసి ఉదారత చాటుకున్నాడు.ఈ సందర్భంగా గాజుల మహేష్ ను గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దండు రాజేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు( నేరెళ్ల సంతోష్ కుమార్ )గ్రమ శాఖ ఉపాధ్యక్షుడు( కల్లూరి సంతోష్ కుమార్,)వార్డు సభ్యులు( చిట్ల శ్రీరాములు)సీనియర్ నాయకులు (గాజుల శ్రీనివాస్)(పెంట సాంబయ్య)(తుమ్మ వెంకటపతి)(రాయిని రమేష్)(చీకట్ల శ్రీనివాస్)పాల్గొన్నారు.

## సురక్షిత బ్యాంకింగ్ కు తొలి అడుగు కే.వై.సీ



**బీర్ పూర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండలం రేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సారంగాపూర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో బాగంగా బ్యాంకులు అందిస్తున్న సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించగా, బీర్ పూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, సర్పంచ్ కోనపెల్లి శేఖర్ హాజరయ్యారు. రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కే.వై.సి చేసుకోవాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అనంతరం సీ.ఎఫ్.ఎల్ కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కే.వై.సి యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ, పీ.ఎం.ఎస్.బీ.వై, జే.జే.బీ.వై మరియు ఏపివై లు ప్రతి ఒక్కరు చేసుకోవాలని, ఓ.టీ.పి లు ఎవరితో చెప్పకూడదన్నారు.బ్యాంకులు అందిస్తున్న సేవలపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఫైనాన్సియల్ లిటరసీ అధికారులు వనజ, సౌజన్య మరియు ఉప సర్పంచ్ రాజయ్య, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ నరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 14.43 లక్షలు

**బీర్ పూర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా జరిగింది. భక్తులు తమ మొక్కుల రూపంలో సమర్పించుకున్న కానుకలను లెక్కించగా భారీ ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

**ఆదాయ వివరాలు:** నగదు: రూ. 14,43,226 /- (పద్నాలుగు లక్షల నలభై మూడు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు).

బంగారం: 17 గ్రాముల మిశ్రమ బంగారం.

వెండి: 1 కిలో 400 గ్రాముల మిశ్రమ వెండి.

విదేశీ కరెన్సీ: 12 విదేశీ నోట్లు లభ్యమయ్యాయి.

ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవాదాయశాఖ జిల్లా పరిశీలకులు ఎం. రాజమౌళి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సి.హెచ్. శ్రీనివాస్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ జితేందర్, గ్రామ పంచాయతీ సభ్యులు మల్లేశం, కేడీసీసీ మాజీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ సర్పంచ్ శిల్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు పోలీసు సిబ్బంది అశోక్, శేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఆలయ అర్చకులు వొద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్, చిన్న సంతోష్ కుమార్, కరీంనగర్ తిరుమల సేవా గ్రూప్ సభ్యులు, తుంగూర్-బీర్ పూర్ సేవా గ్రూప్ సభ్యులు మరియు భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్లో తిరుగులేని శక్తిగా బిజెపి.జనం గుండెల్లో బిజెపి

**-కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరడం ఖాయం**

**-కాంగ్రెస్, ఎంఐఎం , బిఆర్ఎస్ ల కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి**

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**

భారతీయ జనతా పార్టీ జనం గుండెల్లో ఉందని, వరుసగా రెండుసార్లు జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పట్టి, బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజి రెడ్డిలను ఆశీర్వదించి గెలిపించారని, బిజెపి జనం గుండెల్లో ఉందనడానికి పార్లమెంటు, ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనమని., నేడు జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా పట్టణ ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారని, కార్పొరేషన్ ఫలితాల అనంతరం కరీంనగర్లో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించనుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయ కేతనం ఎగురవేస్తుందని, కరీంనగర్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుని, బల్దియా పై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్లయిన నగరపాలక సంస్థ అభివృద్ధి గురించి పట్టించుకోని , కార్పొరేషన్ కు ఒక్క పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై పట్టణ ప్రజలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది గుండు సున్న... నేడు ఈ ఎన్నికల్లో 40 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, గడిచిన రెండేళ్లలో ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదనే భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. అందుకే మున్సిపల్ కార్పొరేషన్ లో గట్టెక్కడానికి చీకటి స్నేహితులు ఎంఐఎం తో లోపాయి కారి ఒప్పందం చేసుకొని , మైనార్టీ ఓట్లతో గట్టెక్కడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్ కలిసి కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే ఆశతో అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందన్నారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేయడం దండగని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కరీంనగర్ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. నేడు అధికారంలో లేని బి ఆర్ ఎస్ కు ఓటు వేసి ప్రజలు నష్టపోవద్దని, డివిజన్ అభివృద్ధిని ప్రమాదంలోకి నెట్టవద్దన్నారు. గతంలో కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు నగరపాలక సంస్థ అధికారాల ను అప్పగించిన కరీంనగర్కు ఒరగా బెట్టిందేమీ లేదన్నారు. అందుకే నేడు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ , ఎంఐఎం, బిఆర్ఎస్ లకు తగిన బుద్ధి , గుణపాఠం చెప్పాలన్నారు. కరీంనగర్ అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి , వేలకోట్ల నిధులను అందించిందన్నారు. స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కట్టుబడి ఉన్నారన్నారు. కరీంనగర్ భవిష్యత్తు , అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# కేవైసీ నవీకరణతోనే సురక్షిత బ్యాంకింగ్

**- యూనియన్ బ్యాంక్ రీజనల్ ఏజీఎం శ్రీలత**




**కొడిమ్యాల,ఫిబ్రవరి 10,(ప్రజాజ్యోతి):**

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మండలం గంగారాం తండా గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ ఏజీఎం శ్రీలత మాట్లాడుతూ ఈ ఏడాది ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల ప్రధాన అంశం “కేవైసీ నవీకరణ -- సురక్షిత బ్యాంకింగ్‌కు తొలి అడుగు” అని తెలిపారు. ప్రజల్లో సురక్షిత బ్యాంకింగ్ విధానాలపై అవగాహన పెంపొందించడం, కేవైసీ వివరాల నవీకరణ ప్రాధాన్యతను తెలియజేయడం, సైబర్ మోసాల నుంచి రక్షణపై జాగ్రత్తలు పాటించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.ప్రతి ఖాతాదారుడు తమ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ వివరాలను వెంటనే నవీకరించుకోవాలని ఆమె సూచించారు. కేవైసీ నవీకరణతో బ్యాంకింగ్ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండటమే కాకుండా, ఖాతాల దుర్వినియోగాన్ని నివారించవచ్చని తెలిపారు.ఓటీపీలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డులు వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని, అనుమానాస్పద లావాదేవీలు గమనిస్తే వెంటనే బ్యాంకును సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ నాయక్,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, కొడిమ్యాల శాఖ మేనేజర్ సంజీవ్ కుమార్, జిల్లా ఎఫ్‌ఎల్‌సీ కోట మధుసూదన్, ఫీల్డ్ ఆఫీసర్ గజానన్, ఏపీఎం మల్లేశం, మహిళా సంఘాల అధ్యక్షురాలు పద్మ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, సీసీలు మరియ, కమల, కార్యదర్శి రమేష్, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు శంకర్, కృష్ణవేణి, నరేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్దునూరులో చట్టాలపై సఖి అవగాహన




**బుగ్గారం ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి) :**
బుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో మహిళలు, బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు సఖి సిబ్బంది ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గాలిపెల్లి భారతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం, జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ వాణి విద్యాలయం ప్రైవేట్ పాఠశాలల్లో ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కట్కూరి లావణ్య మాట్లాడుతూ సఖి సెంటర్ ద్వారా అందిస్తున్న ఐదు రకాల సేవలపై వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న ఉమెన్ హెల్ప్‌లైన్ నెంబర్ 181 గురించి తెలియజేశారు. బాధిత మహిళలు సఖి సెంటర్‌కు వస్తే తాత్కాలిక వసతి, వైద్య సహాయం, కౌన్సిలింగ్, పోలీస్ సహాయం, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. సఖి సెంటర్‌లో అందించే అన్ని సేవలు పూర్తిగా ఉచితమని, గృహహింస కేసులను సఖి సెంటర్ ద్వారానే కోర్టులో దాఖలు చేయవచ్చని వివరించారు. గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, బాలికల అక్రమ రవాణా, యాసిడ్ దాడులపై అవగాహన కల్పించారు. అలాగే ఇటీవల పెరుగుతున్న బాలికలు, మహిళలపై లైంగిక వేధింపుల నేపథ్యంలో పోక్సో చట్టం మరియు దానిలోని శిక్షలపై విద్యార్థులకు వివరించారు. సమాజంలో జరుగుతున్న అరాచకాల నుంచి బాలబాలికలు, మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దునూరు సర్పంచ్ గాలిపెల్లి భారతి, గ్రామ సెక్రటరీ బాస్కర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మధుకర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సఖి సెంటర్ సిబ్బంది కట్కూరి లావణ్య, పారామెడికల్ అనురాధ, మహిళా సాధికారత సిబ్బంది స్వప్న, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ ఆలయ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: భక్తుల డిమాండ్



**బీర్ పూర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించిన ఆస్తుల వివరాలను బహిర్గతం చేయాలని భక్తులు మరియు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఆలయానికి భక్తులు సమర్పించిన బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదు మరియు ఇతర ఆదాయ వనరులపై పూర్తిస్థాయిలో శ్వేతపత్రం విడుదల చేయాలని వారు కోరుతున్నారు. **పారదర్శకత కోసమే:** ఆలయానికి అందుతున్న విరాళాలు, హుండీ ఆదాయం మరియు భక్తులు మొక్కుబడిగా చెల్లించిన విలువైన వస్తువుల వివరాలు గ్రామస్థులకు తెలియజేయాలని వారు కోరుతున్నారు. **నిధుల దుర్వినియోగంపై ఆందోళన:** ఇటీవల వివిధ ఆలయాల్లో వెలుగుచూస్తున్న అవకతవకల నేపథ్యంలో, బీర్పూర్ ఆలయ ఆదాయం మరియు ఖర్చుల విషయంలో స్పష్టత ఉండాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. **శ్వేతపత్రం డిమాండ్:** ఆలయ కమిటీ లేదా దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటివరకు సేకరించిన బంగారం, వెండి వివరాలను, బ్యాంకుల్లో ఉన్న నగదు నిల్వలను శ్వేతపత్రం ద్వారా ప్రజల ముందు ఉంచాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. **గ్రామస్థుల పట్టుబట్టింపు:** ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని, ఆ నిధులు ఎలా వినియోగించబడుతున్నాయో తెలుసుకునే హక్కు తమకు ఉందని గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు స్పందించి ఆలయ ఆస్తులపై స్పష్టమైన ప్రకటన చేయాలని భక్తులు కోరుతున్నారు.

# ఘనంగా జంగా రాఘవ రెడ్డి 63వ జన్మదిన వేడుకలు



**ధర్మసాగర్, ఫిబ్రవరి 10(ప్రజజ్యోతి):**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజాదరణ కలిగిన నేత రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి 63వ జన్మదిన వేడుకలు సోమవారం వేలేరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వేలేరు అంబేడ్కర్ విగ్రహం వద్ద సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పేదలకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ జంగా రాఘవ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం టేకుల గూడెం పరిధిలోని ఫామ్‌హౌస్‌లో జంగా రాఘవ రెడ్డిని కలిసి కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి గజమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి, జుర్రు సంపత్, బైరి అనిల్, వార్డు సభ్యులు పిట్టల సంధ్య, ఎర్రోజు సంధ్య, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు జెట్టి అరవింద్, శాలపల్లి గ్రామ అధ్యక్షులు కూరపాటి శంకర్, మాజీ సర్పంచ్లు రాజమల్లయ్య, అమర్‌సింగ్, కమ్మరిపేట గ్రామ అధ్యక్షులు జరుపుల రమేష్, జోడుముంతల సంపత్, పెద్ద వెంకన్న, మొగిలి, బక్క సంపత్, లింగయ్య, శ్రీకాంత్, ఆరీఫ్, వినయ్, హరీష్, కుమారస్వామి, సలీం మాలిక్, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే జంగా అభిమానులు, వేలేరు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# గ్రామ పాలనకు కొత్త రూపం

- వార్డు సభ్యులకు శాఖల కేటాయింపు
- పంచాయితీలో శాఖల వారిగా బాధ్యతలు
- సర్పంచ్ వినూత్న నిర్ణయం



**కొడిమ్యాల, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**
కొడిమ్యాల మండలంలోని నమిలకొండ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం సర్పంచ్ మహమ్మద్ షాబుద్దీన్ వార్డు సభ్యులకు వివిధ శాఖలను కేటాయించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రతి వార్డు సభ్యునికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షాబుద్దీన్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాఖల కేటాయింపు చేసినట్లు తెలిపారు. బాధ్యతలను పంచుకోవడం ద్వారా అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని, ప్రజలతో నేరుగా అనుసంధానం పెరిగి సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని అన్నారు. గ్రామస్థులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, పంచాయితీ పనులు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. **శాఖల కేటాయింపు వివరాలు:**
- 1వ వార్డు -- ప్రశాంత్ : పారిశుద్ధ్య డంపింగ్ నిర్వహణ
- 2వ వార్డు -- దొంతి సారపు మౌనిక : స్త్రీ--శిశు సంక్షేమ శాఖ
- 3వ వార్డు -- గోనెపెల్లి నవ్య : ఆరోగ్య శాఖ
- 4వ వార్డు -- సాత్రాజీ రాజు : రెవెన్యూ శాఖ
- 5వ వార్డు -- శ్రీమంతుల వెంకటరమణ : తాగునీటి నిర్వహణ
- 6వ వార్డు -- కోనేపల్లి ప్రశాంత్ : విద్యా శాఖ
- 7వ వార్డు -- ఎగుర్ల నవత : వ్యవసాయ--పశుపోషణ శాఖ
- 8వ వార్డు -- చేలుమల్ల లత : విద్యుత్ శాఖ
- 9వ వార్డు -- పబ్బా మహేష్ : ఉపాధి హామీ పథకం
- 10వ వార్డు -- కోమటి అనిల్ : గృహ నిర్మాణ శాఖ

# పొలంలోకి దూసుకెళ్లిన కారు

## ఉపాధ్యాయుడికి గాయాలు

**కొనరావుపేట: ఫిబ్రవరి. 10(ప్రజా జ్యోతి):** కారు అదుపు తప్పి పొలంలో




బోల్తా పడగా ప్రభుత్వ ఉపాధ్యాయుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ శివారులో మంగళవారం జరిగింది. నిమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కృష్ణ ప్రసాద్ సిరిసిల్ల నుంచి పాఠశాలకు వెళుతుండగా అకస్మాత్తుగా కళ్లకు చీకట్లు రావడంతో కారు అదుపు తప్పింది. ప్రమాదంలో కాలికి గాయాలయ్యాయి. స్థానికులు ఆయనను సిరిసిల్లలోని ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

# మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు కలెక్టర్ కు ఆహ్వానించిన

**పాలకుర్తి ఫిబ్రవరి 10/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని శ్రీ



సోమేశ్వర లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో ఈనెల 14 నుండి 18 వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా అదన కలెక్టర్ పింకేష్ కుమార్ కు ఆహ్వాన పత్రికను మంగళ వారం ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న అర్చకులు దేవగిరి అనిల్ కుమార్ అందజే శారు.